# శ్రీ మహా భాగవతం భక్తి తత్త్వము

# వామనావతారం

జ్ఞాతుం ఇచ్ఛా జిజ్ఞాస తెలుసుకోవాలనే కోరికనే 'జిజ్ఞాస'.
ఈ కార్యక్రమంలో మా సభ్యులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇందులో మేము ఎంచుకున్న వి షయం భాగవతంలోని 'వామనావతారం'

"భాగవతమంటే భక్తానాంచరితం భాగవతము'

'భక్తుల చరితమే భాగవతం'

ఇందులో 9 రకాల భక్తి తత్త్వాలను చెప్పడము జరిగింది.

"శ్రవణం కీర్తనం విష్ణో : స్మరణ పాదసేవనం !

అర్చనం వందనం ధాస్యం సఖ్యమాత్మ నివేదనము !!

ఈ తొమ్మిది రకాల భక్తి తత్త్వాలలో వామనావతార ఘట్టం ఆత్మ నివేదన భక్తికి చెందినది.

ఈ మహా భాగవత గ్రంథాన్ని సంస్కృతంలో వ్యాస మహర్షి వ్రాశారు. తెలుగులోకి ఆంధ్ర మహా భాగవము పేరుతో బమ్మెర పోతన అనువదించారు. ఈ భాగవతంను 12 స్కంధాలుగా విభజించి అందులో అష్టమ స్కంధము నుంచి వామనావతారము గ్రహించబడినది.

**బమ్మెర పోతన :**

బమ్మెర పోతన్న వరంగల్లు (జనగామ) జిల్లా లోని బమ్మెర గ్రామంలో జన్మించాడు. 15వ శతాబ్దానికి చెందిన వాడు. సహజ పండితుడు అయిన పోతన తల్లి లక్కమాంబ, తండ్రి కేసనకు జన్మించాడు. పోతన శ్రీ రామ భక్తుడు. శ్రీ రామ చంద్రుని ప్రేరణతో ఇతను 'భాగవతాన్ని' రచించాడు.

'పలికెడిది భాగవతమట, పలికించేవాడు రామభద్రుండట అని పలికాడు. అంతేకాక భాగవత రచన గూర్చి వినయముతో

'విబుధ జనుల వలన విన్నంత కన్నంత
తెలియ వచ్చినంత తేట పరతు' అని పలికాడు.

(P.T.O.)

ఈ భాగవతము భక్తి రస ప్రధానమైనది. భగవంతుడి లీలా కలాపమే భాగవతము. పోతన భాగవతంలో భక్తితో పాటు ఇతర రసాలను కూడా సమర్థంగా నిర్వహించారు అందువల్లనే భాగవతము ప్రజలకు నిత్య పారాయణ గ్రంథమయిందని చెప్పవచ్చు.

## "వామనావతారం"

అమృత మధనం జరుగడం వలన అమృతంను స్వీకరించిన దేవతలు రాక్షసులపై విజయం సాధించారు. దేవతల పరాక్రమమునకు రాక్షసులు దిక్కుతోచక పాతాళ లోకంలో దాక్కున్నారు. రాక్షసుల్లో ఒకరైన బలి చక్రవర్తి రాక్షస గురువైన శుక్రాచార్యుల దగ్గరికెల్లి ఓ గురువర్యా ! అమృతం పొందిన దేవతలు అమరుల య్యారు. మా అసురులు ఆధిపత్యం కొరకు ఏమి చేయాలని అడుగగా ఓ బలి ! నీవు 'విశ్వజిత్' యాగం చేయాలని చెప్పడం జరిగింది. ఆ యజ్ఞ ఫలంగా బలి చక్రవర్తి ఒక దివ్యమైన రథం, ధనస్సు, బాణాలు, వజ్రకవచం పొందాడు. వీటి సహాయంతో దేవతలపై బలి చక్రవర్తి విజయం సాధించి 'అమరావతి'ని ఆక్ర మించుకున్నాడు. ఆనాటి నుంచి దేవతలకు మళ్లీ కష్టాలు ఎదురయ్యాయి.

దేవతల తల్లి అయిన 'అదితి' తన భర్త 'కశ్యపునికి' తన బిడ్డల కష్టాన్ని తెలిపింది. కశ్యపుడు జాలిపడి ఆమె కు 'పయోభక్షణం' అనే వ్రతాన్ని ఉపదేశించాడు. దానిన ఆమె ఆచరించి తత్ఫలితంగా శ్రీమన్నారాయణుడు అదిత గర్భంలో వామనునిగా పుట్టాడు.

వామనునికి తల్లిదండ్రులు చతుర్వేదాలు, సకల శాస్త్రాలు కొద్ది కాలంలోనే అభ్యసింపజేశాడు. స్వర్గాన్ని పరిపాలిస్తున్న బలి చక్రవర్తి ఒక మహత్తరమైన యజ్ఞంను నిర్వహిస్తున్నాడని విన్న విప్రులు చాలా మంది యాచించడం కోసం స్వర్గానికి బయలుదేరారు. ఆ సంగతి తెలుసుకున్న వామనుడు 'బలి' వద్దకు వె ళ్లడానికి తల్లిదండ్రుల అనుమతి పొంది స్వర్గానికి ప్రయాణం అయ్యాడు.

బలి చక్రవర్తి తలపెట్టిన యజ్ఞ వాటికలోకి ప్రవేశించాడు. వామనుడు యజ్ఞ వాటికలో ఆసీనులైన మహా మహులంతా వామనుని రూపం చూసి ఆశ్చర్యపోయారు. చిన్న వయస్సు బుడతడు, పంచెకట్టు శిరస్సుపై పంచశిఖలు, ఒక చేతిలో దర్భ, ఒక చేతిలో కొమ్ము చెంబు బుడతడి రూపాన్ని చూస్తేనే బలి చక్రవర్తి మంత్ర ముగ్ధుడై పోయాడు. బలి చక్రవర్తి వామనునికి స్వాగతం పలికి వామనుని ఆశీర్వాదం పొంది పరవశించి పోయాడు. ఓ వామనా ! ఏం కావాలో సందేహ పడకుండా కోరుకో ! ఆవశ్యం నీకు ధారపోస్తానని పారవశ్యంతో పలికాడు. అప్పుడు వామనుడు మూడు అడుగుల నేల దానం చేయ్యమని మృధు మధురంగా పలికాడు. నీవడిగిన భూమిని దానం ఇస్తానని వామనున్ని బలి ఆహ్వానించాడు.

వామనుని మాటలు విన్న బలి గురువైన శుక్రాచార్యుడు ఓ దాన వేంద్ర ఇతడు సామాన్య విప్రుడు కాడు దేవతల కార్యం నెరవేర్చడం కోసం 'శ్రీ హరే' ఈ రూపంలో వచ్చాడు ఇతని మాటలు అన్ని వంచన చేసేవిగా కనబడుతున్నాయి కావున బలిచక్రవర్తితో

'కులము రాజ్యము తేజమున్ నిలుపు మీ కుజ్జుండు విశ్వంభరుం
డలతి బోడు త్రివిక్రమస్ఫురణవాడై నిండు బ్రహ్మాండమున్
గలడే మున్ఫనొకండు నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనమున్ బనుపుము వర్ణిన్ వదాన్యోత్తమా !

దానం చేయ్యవద్దని పలికెను. అంతేకాక ప్రాణం, మానం, ధనం పోగొట్టుకునే సమయంలో మాట మార్చుకోవచ్చు తప్పేమి కాదు అని అనేక విధాలుగా చెప్పాడు. కానీ ఓ గురువర్యా ! నేను అన్నమాట ప్రకారం ఈ బాల బ్రహ్మచారీ కోరిన మూడు అడుగుల నేలను ఇస్తాను అన్నాడు. ఓ రాజేంద్ర ! నీ మేలు కోరి చెప్పిన మాట నీవు వినటం లేదు. గురు వచనాన్ని ఉల్లంఘించావు కాబట్టి ఫలితాన్ని అనుభవించక తప్పదు. శీఘ్ర కాలంలోనే పదవీ భ్రష్టుడవు కాగలవని శుక్రాచార్యుడు శపించాడు.

అప్పుడు బలి చక్రవర్తి ఇలా అంటూ

'కారే రాజులు రాజ్యముల్ గలుగవే ! గర్వోన్నతిం బొందరే
వారేరి సిరి మూటగట్టుకొని పోవంజాలిరే ? భూమి పై
బేరైనం గలదే శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశ : కాములై
యిరే కోర్కెలు వారలన్ మరిచిరే యిక్కాలమున్ భార్గవా !

మంచి చేస్తే లోకం మరువదు కదా ! అని శుక్రాచార్యుడు పలికెను.

బలి చక్రవర్తి భక్తితో బాలవటువు పాదాల్ని తన భార్య తాను స్వహస్తాలతో కడిగి ఆ జలం శిరస్సు పై చల్లుకుని మహా ఆనందంతో బాల బ్రహ్మచారిని శ్రద్ధగా పూజించి 'బ్రహ్మ ప్రీత్యర్థం' అని లోకం ఆశ్చర్య పడే విధంగా మూడు అడుగుల నేల ధారపోయుటకు సిద్ధమై కొమ్ము చెంబులో నీటి ధార పడకుండా శుక్రా చార్యుడు ఆ రంధ్రానికి అడ్డుపడ్డాడు. అది గమనించిన శ్రీహరి దర్భకొనతో కొమ్ము చెంబు రంధ్రానికి అడ్డుపడిన దాన్ని ఒక్క పోటు పొడిచాడు. శ్రీహరి పొడిచిన పోటుకు శుక్రాచార్యుని ఒక కన్ను గుడ్డిదైంది.

బలి చక్రవర్తి ధారపోసిన భూ దానాన్ని పరిగ్రహించి ఓ రాజేంద్రా ! నాకు ఇస్తానన్న 3 అడుగుల భూమిని కొలుచుకుంటాను అంటూ తన వామన రూపాన్ని

(P.T.O.)

'ఇంతితై వటు డింత యై మరియు దానింతై నభో వీధిపై
నంతై తోయద మండలాగ్రమున కల్లం తై, ప్రభా రాశిపై
నంతై చంద్రుని కంత యై ధ్రువునిపై నంతై మహార్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంత సంవర్ధి యై

విశ్వ రూపంగా మార్చి కొద్ది కొద్దిగా పైకి ఎదిగాడు ఇంత వాడు అంతయైనాడు అంతవాడు మరింతయైనాడు క్రమక్రమంగా పెరిగిపోయాడు. వరుసగా ఆకాశం కంటే మేఘమండలం కంటే నక్షత్ర రాశి కంటే పైకి పెరిగాడు. చంద్రుని వరకు, ధృవతార వరకు మహర్లోకం వరకు ఆపైన సత్య లోకం వరకు పెరుగుతూ బ్రహ్మాండ మంత నిండిపోయాడు. ఆ సమయంలో సూర్య బింబము అతనికి గొడుగుగా, శిరోమణిగా, మకర కుండలంగా కంఠాభరణంగా, బంగారు భుజ కీర్తిగా, కాంతులు చిమ్మే కంకణంగా, మొలపై బిట్టుగా ఆపైన వామనుని అందమైన కాలి అందెలుగా చివరకు వామనునికి పాద పీఠంగా ప్రకాశించింది. విష్ణు మూర్తి వ్యాపి చెంది బ్రహ్మాండమంతా నిండిన వామనుడు విష్ణు స్వరూపుడని తెలుపడమే వామన అవతార కథ పరామార్థం. ఒక పాదాన్ని భూమిపైన, మరొక అడుగును విశ్వంపైన ఉంచి మూడవ అడుగు ఎక్కడ అని బలిని ప్రశ్నించగా విశ్వం దాక పెరిగిపోయిన వామనున్ని చూస్తూ బలి చక్రవర్తి భక్తి భావంతో

ఓ ప్రభు ! నువ్వు కోరుకున్న మూడో అడుగు నీ పాదాన్ని నా తలపై పెట్టు అని శిరస్సు వంచాడు. శ్రీ హరి బలిని అనుగ్రహించి పాతాళంలో ఉండమని ఆజ్ఞాపించి 11వ సావర్ణి మనుగా అవతరించమని వరం ఇచ్చాడు. దేవతలందరూ వామన మూర్తిని వే నోళ్లతో స్తుతించారు. దేవతల రాజ్యం వచ్చింది ఇంద్రుడు మళ్లీ అమరావతిని పరిపాలించసాగాడు.

**రెఫరేన్స్ :**


1. సంస్కృత వ్యాస మహాభాగవతము
2. పోతన శ్రీమత్ భాగవతము
3. చాగండి కోటేశ్వర్ రావు ప్రవచనాలు